# గృహనీతి

ప్రొద్దంతా పనిచేసి అలసిపోయినటువంటి రామం అప్పుడే ఆఫీసునుంచి యింటికి వచ్చాడు. బట్టలు మార్చుకొని కుర్చీలో కూర్చున్నాడో లేదో, తల్లివచ్చి కోడలిమీద పితూరీచెప్పటం మొదలుపెట్టింది. శాంతంగా కొంతసేపటివరకు విన్నాడు. ఇక తల్లిఉపన్యాసమునకు అంతంలేదు అన్నట్లుగా గ్రహించి, తల్లితో మెల్లిగా అన్నాడు, "ఇంతమాత్రం నన్ను యేమిచేయమంటావే అమ్మా? భార్యకు బుద్ధిచెప్పటం, శిక్షవిధించటం, నా పని కాదు. అదంతా నీపని. దాన్ని నీవు కూకలువెయ్యి, కొట్టూ, తిట్టూ, నీవే దండన విధించదలచు కుంటే ఆ దండన విధించు. నీ యీ ప్రయత్నాలతో అది యొక మంచి బుద్ధిమంతురాలైన యిల్లాలయితే నాకు అంతకు మించిన సంతోషం వేరొకటి యేముంటుంది? దానికి మంచి మర్యాదలు తెలియవు, స్వంతంగా ఆలోచించే జ్ఞానం లేదు, అల తిట్టుకొనేది అంటూ నావద్ద మాత్రం యేమీ చెప్పకు. దాని మంచిచెడ్డలు నేర్పవలసినది నువ్వు."

తల్లి: బాలా బాగా చెప్పావు నాయనా! అయితే నీ భార్య నా మాటమీద నడిచే రాణియ్యా. ఇక నేను దానిమీద కేకలువేస్తే నన్ను బ్రతకని స్తుందా? దానిముందర నోరు మెదపకుండా పడివుంటూ నలుగురు ముందర యేమి లాభము వస్తుందో అని యెట్లాగో నా మర్యాద కాపాడు కుంటూ రోజులు గడుపుతున్నాను.

రామం: అయితే దీనిలో నా దోషమేముంది? నీతో అమర్యాదగా ప్రవర్తించమని నేనుమాత్రం దానికి చెప్పటంలేదు.

తల్లి: మరి దానికి యింకెవ్వరు చెప్పు తున్నారు?

రామం: నీవు పొరపడుతున్నావు, అమ్మా!

తల్లి: నేను పొరబడటం లేదు, ఉన్నసంగతి చెబుతున్నాను. నీ ఆశ్రయం చూచుకునే అది యింత రెచ్చిపోయింది. నీతో నామీద ఫిర్యాదు, తెలిసీ కలిపించి అది చెప్పినప్పుడు, నీవు యేనాడైనా దానిని మందలించి నన్ను మర్యాదగాచూడా లని నచ్చచెప్పావా? నీవు ఆ వివరాణికి దాసుడవై పోయావు. దానికీ తెలుసు, నావల్ల సంపాయిస్తూ వుండలేకపోయినట్లు నేనెందుకు అధికారం చెలాయించ కూడదని, ఒకరికి అడుక్కు మెతుకులు పెట్టుతూ యెందుకు అణిగిమణిగివుండాలి అని. మగవాడు మెత్తగా వూరుకుండినంతవరకూ, ఆడదిమటుకు అంత నిర్భయంగా యెందుకు ప్రవర్తిస్తుంది?

రామం: అయితే దానితో నేనేమి సంపాయిం చటంలేదని, మూర్ఖుడననీ చెప్పమంటావా? అట్లా చెప్పినట్లయితే దాని దృష్టిలో నేనెంత గౌరవపాత్రుడనగుదునో యోచించగలవా? ప్రతి మగవాడు కోరే దేమిటంటే, తనభార్య తనని సంపాయించే యోగ్యత, తెలివి, మర్యాదలు కలవా డిగా తలంచాలని. సామాన్యముగా తనకున్న సామ ర్థ్యమునకన్న వాడుయింకా కొంత యెక్కువగానే వున్నట్లు తన భార్యముందు నటిస్తాడు. నేనెప్పు డూ అజ్ఞానంగా ప్రవర్తించలేదు. యెప్పుడూ దానితో నేనేమీ గొప్ప చెప్పుకోలేదు. కాని భార్యదృష్టిలో తను తక్కువగా కనపడటం యే మగవాడికీ యిష్టం వుండదు.

తల్లి: నీవు అదిచెప్పే మాటలన్నిటికీ చెవి చ్చి, శ్రద్ధగా చక్కగా నవ్వుతూ వింటావంటే అది యింటికి పెద్దయి యెందుకు కూర్చోదూ? దానిద్వారా నన్ను అవమానపరచటం నీ కిష్టం. నేనుచేసిన యే పాపానికి నీవు ఈ దండన విధి స్తున్నావో నాకు తెలియటం లేదు. యెటువంటి యాతనలుపడి నిన్నుపెంచి పెద్దవాడిని చేశాను? నేను మంచినీళ్ళు పట్టుకోకుండా నీకు కష్టపె ట్టాను. నేను తినకుండా నీకు తినిపించాను. నా

---

మూలం:

## మున్షీ ప్రేమచంద్ జీ

అనువాదం:

## భావరాజు వెంకటసుబ్బారావు

---

జీవితానికి, నా ఆశలకు, నాముచ్చటలకు నీవే అధా రకేంద్ర మనుకున్నాను. నీయొక్క చదువు సంధ్యలకోసం నావంటిమీదనగల నుంచి అమ్మి వేశాను. నగలు తప్ప అభాగ్యురాలైన ఒక వితంతు వుదగ్గర యింకా యేధనం వుంటుంది? నీకు చేసిన యీ ఉపకారాలన్నిటికి, నీవు యీ విధంగా నన్ను పురస్కరిస్తున్నావు కదూ?

రామం నీవు నానుంచి ఆశించేదేమిటో నా కర్థం కావటంలేదు. నీవు నాకు చేసిన వుపకారాల ఋణం నే నెప్పుడు దీర్చుకొగలను? నీవు నాకు చదువుసంధ్యలు చెప్పించి, యోగ్యుడుగాచేయటమే కాకుండా, నా జన్మదాతవి నువ్వు. నీవు నీ నగలే కాకనీయొక్కశక్తిసామర్థ్యములన్నీ నాకోసం ఆహు తి చేసావు. నేను నూరుజన్మాలెత్తికూడా నీ యీ ఋణం దీర్చుకోలేను. నా జీవితంలో యింత వరకూ తెలిసి నీయిష్టానికి విరుద్ధంగా యేపనీ నేను చేసియుండలేదు., యిక ముందుకూడా చెయ్యను. శక్తివంచనలేకుండా నీ సేవ చేయుటమే నా విధిగా చూచుకుంటున్నాను. యెంత సంపా యిస్తున్నానో అంతా దమ్మిడీలతోసహా నీచేతిలో పడేస్తున్నాను. ఇంతకంటే యింకా నానుంచి నీవు కోరేదేమిటి? ఇంతకంటే యింకా నేను చేయకలిగే దేమిటి? నిన్నూ, నన్నూ మరి సక లైశ్వర్యములతో నిండినటువంటి యీ ప్రపం చాన్ని సృష్టించిన ఆ దయామయుడగు ఈశ్వ రునికి యీ వుపకారా లన్నిటికీ బదులుగా మన మేమియిస్తున్నాము? యివ్వకలిగేది మటు కేము న్నది? వాడి నామస్మరణమాత్రంకూడా చేయటం లేదుగదా! ఆ భగవంతుని గుణగానంకూడా చేయు టలేదే. ఆ భగవంతుని కీర్తించినంతమాత్రమున ఆయనయొక్క ఋణభారంనుంచి కొంత మటుకైనా విముక్తులం కాగలమా? తల్లిచేసిన త్యాగమునకు యేకొడుకూ, భూమండలా లన్ని టికి ఆధిపత్యుడైనటువంటివాడుకూడ, యే విధంగాను ఆఋణం దీర్చుకోజాలడు. యెక్కు వగా చేయకల్గిన దేమన్నా యున్నట్లయితే అది తల్లిని సంతోషపెట్టటానికి ప్రయాసపడుటే. మరి నీ యిష్టమునకు విరుద్ధంగా యింతవరకూ యేపనైనాచేసి నీ మనస్సుకు యేనాడైనా కష్టం కలిగించినట్లు నాకు జ్ఞాపకం లేదు.

తల్లి: నీవు నన్ను సంతోషపెడుతున్నావా? నీ యింట్లో, నేను యెట్లా వుంటున్నానంటే ఒక దాసీదానిమాదిరిగా. నీ భార్యకు నాయొక్క సౌకర్యాల విషయంలో సంబంధమే లేదు. నేను మనిషిని మనుమంటి కోడలుని యున్నాను. రాత్రుళ్ళు బాగా ప్రొద్దుపోయేదాకా అత్తగారి పాదాలువత్తి, ఆవిడ కన్ను మూసేవరకూ వత్తుతూ నేను పడుకునేదానిని. నీ భార్య రాత్రి తొమ్మిదిగంటలకలా వస్తూనే లోపలి వున్నకొన్ని కిటికీలన్నీ దీసికొని చల్లగాలి పీలుస్తూ సుఖ నిద్రలో తన్మయురాలయిపోతుంది. నా బ్రతుకూ, చావూతో యెవరికి యేమీ సంబంధమే లేదు. ఇటువంటి జీవితం గడపటంకోసమేనా నిన్ను అష్టకష్టాలుపడి పెంచి పెద్దవాడిని చేసింది?

రామం: నీవు నాకోసం యింత బలిదానంచేసి నప్పుడు, యీ సేవలన్నీ నావలన నీవుచేయించుకో వలసినది, కాని నీ వెప్పుడూ యే వుపచారమూ చేయమని నాకు పురమాయించలేదు. నాకు యితర స్నేహితులుకూడ వున్నారు. వాళ్ళలో మొ యెవడు తన తల్లికాళ్ళువత్తటం, మరి యితర వుపచారం చేయటం నే నింతవరకూ చూడ లేదు. నీవు నేచేయవలసినపని నాభార్యనెత్తిమీద రుద్దట మెందుకు? దానంతట అది తన యిష్టాను కూలంగా నీకువుపచారాలుచేస్తే నాకంటే యెక్కు వగా సంతోషపడేటువంటివాడుమరొకడుండడు. అట్లా అది నీకు సేవచేసే సందర్భములో నా హృదయములో దాని కింకా వుస్నతస్థానము లభిం చటానికి, దానియందు ప్రేమానురాగములు పెం పొందటానికి అవకాశముంటుంది. కాని అది నీకు వుపచారములు చేయనంతమాత్రమున నీవు దాన్ని మాచి యేవగించుకోవటానికీ, అసంతోషపడటా నికి కారణమేమీ లేదు. బహుశా దానిబాగాన నేనున్నట్లయితే నేనూ దానిమాదిరిగానే ప్రవ ర్తించియుందును. అత్తగారు తన కూతురు మాదిరిగా నన్ను ప్రేమతో లాలించినట్లయితే,

ఆవిడకు వుపచారములు చేస్తును. ఆ వుపచారములు నేను చేయడం ఆవిడ నా భర్తయొక్క తల్లి అవటంచేత కాదు. మరి ఆవిడ నాయందు చూపించే ఆమాతృవాత్సల్యంచేతనేకాని నామటుకు నాకు కోడలు అత్తగారి పాదాలువత్తి సేవచేయటం బాగావుండదు. కొంతకాలంక్రింద ఆడవాళ్ళు తమ భర్తల పాదాలువత్తి సేవచేసేవారు. ఆ ఆచారం యిప్పటికీ యింకా వుంది. పూర్తిగా పోలేదు. కాని నా భార్య నా పాదాలు వత్తి వుపచారంచేయుటం నాకుమాత్రం మహా చెడ్డకష్టం వేస్తుంది మనస్సుకు. యే వుపచారాలు ఆవిడకు నేను చేయలేనో, ఆ సేవలు ఆవిడచేత నేను చేయించుకోనటం నాకు యిష్టంవుండదు. ఇటువంటి ఆచారాలన్నీ స్త్రీలను తమ దాసీలుగా భావించుకొన్నటువంటికాలాన్ని స్మరణకుతెస్తూ వుంటాయి. కాని యీ రోజుల్లో భార్యా భర్తలిద్దరూ సమాన హక్కుదారులు. నేనుమాత్రం అదేవిధంగా భావిస్తాను.

తల్లి: నేను యింతకూ మొరపెట్టుకుంటున్నది యేమి టనుకున్నావు? నీవే యీలాటి చదువులన్నీ దానికిచెప్పి ఒకపెద్దపులిగా తయారుచేసి యింట్లో పెట్టావు. నీవె నాతో వైరం సాధిస్తున్నావు. నీ భార్య అటువంటి సిగ్గులేనిది, తలతిక్కది, మంచి చెడూ ఆలోచనా లేనటువంటిది. మరి అదుపు ఆజ్ఞలేనటువంటిది, యీ ప్రపంచంలో మరొకతుండదు. సామాన్యంగా యెప్పుడైనా యిరుగు పొరుగు అమ్మలక్కలు చూట్టానికి చేయటానికి మనయింటికి వచ్చి పోతూవుంటారు. ఈ రాజకుమారి యెటువంటి మూర్ఖు పల్లెటూరిలో పుట్టిపెరిగినదోకాని ఆ వచ్చినవారిని మర్యాద చేయుటంకాని, వారితో చక్కగా మాట్లాడటం కాని, ఏమీ లేదు సరికదా, తన గదిలోంచి బయటకు కూడ రాదు. యెప్పుడైనా ఆ వచ్చినవాళ్లే దానిగదిలోకి వెడితే, చూచి లేచి వారి కుశల ప్రశ్నలు అడగటం చేయటం యేమీలేదు. మహాగదానిమాదిరిగా కూర్చున్నది కూర్చున్నచోటు నుంచి కదలదు, మెదలదు మరి కన్నెత్తికూడా చూడదు.

రామం: ఆ అమ్మలక్కలు నిన్నుచూద్దామని వస్తూండవచ్చు. వాళ్ళు నీవూ యేం మాట్లాడుకుంటూవుంటారో, యింతలో పానకంలో పుడకలాగా నీ కోడలు పిలవకుండానే మీదగ్గరకు వచ్చిందంటే అది అమర్యాదలక్షణంగా నేను భావిస్తాను. నామటుకు నాకు యే స్నేహితులతోనైనా మాట్లాడుతూవుంటే మధ్యలో నీవుగాని, నీ కోడలుగాని వచ్చి నుంచోటం నా కిష్టముండదు. నా భార్య తన స్నేహితురాండ్రతో మాట్లాడుతూ కూర్చున్నప్పుడు నేనుకూడా ఆవిడ పిలవనిదే యెప్పుడూ అక్కడకు వెళ్ళను. ఇది ప్రస్తుత మర్యాద లక్షణం.

తల్లి: ప్రతివిషయంలోనూ నీవు దానిపక్షమునే మాట్లాడుతూ వుంటావు.అదినీకేమందు తినిపించి వశీకరణం చేసుకుందో నాకు తెలియటంలేదు. అది మామధ్యపిలవనిదే వచ్చి కూర్చోవాలని నే నంటున్నానా? యెంత లేదన్నా కాస్త పెద్దవాళ్ళు వచ్చినప్పుడు మర్యాదచేయుటం లంటూ అన్నా వుండక్కర్లా?

రామం: యేవిధంగా?

తల్లి: యెవరైనా పెద్దవాళ్ళు రాగానే కాస్త వాళ్ళకు కాళ్ళుకడుక్కోటానికి నీళ్ళుయివ్వడం, తాగటానికి మంచినీ ళ్ళివ్వడం, కూర్చుండబెట్టి కుశల మడగటం, ఇటువంటి మర్యాదలక్షణాల మూలానే కోడలియొక్క పేరు ప్రతిష్టలు పైకొచ్చేది.

రామం: (కొంచెంసేపాలోచించి) అవును, ఆలా చేయకపోవటం దాని దోషమే. దానికి నేను నచ్చచెపుతాను.

తల్లి:(సంతోషంతో చూడు నాయనా, నీతో నేను నిజం చెపుతున్నాను. యెవరైనా యిరుగు పొరుగువాళ్ళువస్తే అది కూర్చున్నది కూర్చున్న చోటునుంచి కదలదు. వాళ్ళు యెంతో అసహ్యించుకుంటారు. దానికి సిగ్గంటూ లేనేలేదు. నేనుమాత్రం దాని యీ అమర్యాదవ్యవహారమునకు సిగ్గుతో చిచ్చిడిపోతాను.

రామం: దానిప్రతి నడవడియొక్క భారం నీవు నీ నెత్తిమీద యెప్పుడూ యెందుకు వేసుకుంటావో నా కర్థంకావటంలేదు. ఆఫీసులో నేను యెన్ని చివాట్లు తింటూవుంటాను, యెన్నో ప్రశ్నలు జవాబులు జరుగుతూ వుంటాయి. ఆఫీసులో రోజూ జరిగే కాండమంతా చెప్పినప్పుడు నామీద నీకు జాలి కలుగుతూ వుంటుంది. అధికారులు అంతయిదిగా నన్ను చీటికీ మాటికి తిరస్కరించటానికీ, చివాట్లుపెడుతూ వుంటానికి నీ వుద్దేశ్య మేమిటి, వారికి నాతో వైరంచేత, వాళ్ళ పొగరుబోతుతనం చేతనా? అదేమీ కాదు. నేను పనిలోతగినంతశ్రద్ధ తీసుకోపోవటంచేత తప్పు తప్పులు చేయటం, ఆలస్యంచేయటం కలుగుతూ వుంటుంది. కొంచెం ఆఫీసరు కంటినుంచి దూరమయ్యాడో లేదో మేము పత్రికలు చదవటం, లేకపోతే ఒకమూలచేరి పేకాడుతూవుండటం జరుగుతూ వుంటుంది. అప్పుడు మాకు చేయవలసిన ఆఫీసుపని చాలావుందని, యిది పత్రికలు తిరుగవేసే సమయం కాదని మాకు తెలియదూ? తెలుసు. కాని యెవరు లెఖ్ఖచేసేది. ఆఫీసరు అంతగా చూస్తే నాలుగు చివాట్లు పెడతాడు., ఆ కాసేపు నోరు మూసుకుంటే చాలు, ఆయనంత టాయనే మాట్లాడక వెళ్ళిపోతాడు. అంతే.కాని నీవు తప్పు నాదని తెలిసికూడా మా అధికారి నన్ను చివాట్లు పెట్టాడని నేను నీతో చెప్పగానే, ఆయన్ని ఆడిపోస్తు వుంటావే. నీ చేతిలోపనైతే యీపాటికి మా ఆఫీసరుని వురిదీసే వుందువు.

తల్లి: (నవ్వుతూ) నా కొడుకుని యెవరైనా యేమైనా చేసినా, తిట్టినా నేను వాళ్ళకి తాంబూల పుష్పాలుయిచ్చి పూజిస్తా ననుకున్నావా?

రామం: ప్రతివాడుకూడాతనతల్లినుంచియీ మాతృదయయే ఆశిస్తాడు. ప్రతితల్లికూడ తన కొడుకుయొక్క దోషములను యితరులముందు కప్పిపుస్తుంది. ఆటువంటప్పుడు తల్లులు తమ కోడళ్ళవిషయంలో అంత కటినస్వాభావంతో యెలా ప్రవర్తిస్తారో నాకు తెలియకుండావుంది. నీ కోడలిమీద యితర స్త్రీలు యేదైనా నిందారోపణ చేసినప్పుడు నీ మాతృవాత్సల్యమొక్క ధర్మమేమిటంటే నీవు దానిపక్షమునుండి వారి క్షమాపణ కోరడంగాని, లేక మరోవిధంగానైనా సమర్థించి, వారి దృష్టిలో అవిధేయురాలిగా కాకుండా చూడటం. వాళ్ళు దానిని యేకారణంచేతనైనా దూషించినప్పుడు నీవు వాళ్ళపక్షం యెందుకుదీసికోవటం? అది అవమానించబడటం చూస్తుంటే నీకు సంతోషం కలుగుతూ వుంటుందా? నేనూ ప్రతి బ్రాహ్మణునికి, పెద్దకి, ముసలివాడికీ మర్యాదలుచేస్తూ కూర్చోనే? [illegible] నాకు శ్రద్ధాభావముందనో వారికి నేను తలవంచి వందనంచేయలేను. కేవలం నెరిసినతల, ముడతలుపడిన చర్మం, బోసి నోరు మరి వంగిన నడుమూ, యెవరినీ గౌరవపాత్రునిగా చేయవు. ఒక పుట్టి జంధ్యము, శాస్త్రులు, పంతులు, అవధానులు అనేటువంటి బిరుదులు ఒకరిని మర్యాదకు అర్హుని చేయవు. కేవలం యిటువంటి నామములనుబట్టి యెవరికైనా ఆదరసత్కారము చేయుట అపరాధమని నేను తలుస్తాను. యెవడి మనస్సు నిర్మలమయినదో, యెవరి నడవడి సదాచారమయినటువంటిదో వాడినే నేను మనస్ఫూర్తిగా మర్యాద చేయగలను. యే వ్యక్తి అయితే మూర్ఖుడో, స్వార్థపరుడో, లోభియో, అసూయపరుడో, దుష్టాచారుడో వాడు సాక్షాత్తు బ్ర[illegible]ంపినటువంటివాడైనప్పటికీ, నేను [illegible] వానికి వంగి నమస్కారం చెయ్యను.

ఇటువంటి ఆదరణకు నీవు నన్ను ఒక అహంకారినిగా తలచవచ్చు. దానికి నే నేమీ చేయలేను. యెంతవరకు నా మనస్సులో ప్రేరణ కల్గదో, అంతవరకు నా తలకూడ వంగదు బహుశా నీ కోడలికికూడ మన యింటికి వచ్చే ఆ అమ్మలక్కలమీద ఒకవిధమయిన అశ్రద్ధాభావ ముండవచ్చు. ఆ వచ్చేవాళ్ళలో ముగ్గురు, నలుగురిని నేనూ యెరుగుదును. వారంతా గొప్పయింటివారే. కాని వారందరి భావాలు, హృదయాలు అంత విశాలమయినటువంటివి కావు. ఒకరికి ఒకరిని యెత్తిపొడవటం అంటే యిష్టం, మరొకరికి యితరుల తప్పులు వెదకటం అంటే యిష్టం, యింకొకతెకు యితరులను వూరికే పొగడి తబ్బిబ్బుచేయటం అంటే ఆనందం, మరొకతెకు యితరులను ఆడిపోయటం, యిక్కడి మాటలు అక్కడా, అక్కడి మాటలుయిక్కడా చెప్పి, తగువులుపెట్టటమంటే పరమానందం. ప్రతిదీకూడా యీర్ష్యా ద్వేషములతో దహించుకుపోతున్నటువంటిదే. ఒక్కరు కూడ నినెక్షేపములాంటి తన యింటిలో శాంతికీ, ఆనందానికీ తావీయకుండా నిక్షేపములాంటి సంసారములను నరకకూపములుగామార్చేసినారు. అటువంటి సందర్భములో నీ కోడలు ఆ యిల్లాలు యందు శ్రద్ధాభక్తులు చూపించకపోయినట్టు యితే దానిని నేను దోషిగా యెంచను.

మిగతా 29 వ పేజీలో

# గృహనీతి

[16 పేజీ తరువాయి]

తల్లి—చాలు నరసా! నీకు పుణ్యముంటుంది. యిక కట్టిపెట్టు ఆ వ్యసనం. నీ సత్తా వుంది— ఒక రోజు యీ రాణి నీ చేత వంట చేయించి యిల్లు వూడ్పించక పోతే నాకు పేరు పెట్టు. ఆడదానిని యెక్కువ నెత్తికెక్కించుకోవడం అంత మంచిది కాదు. కొంత సిగ్గు వుండాలి తనకైనా కొంత హద్దుంటూ వుంటుంది., కాటికి కాళ్ళు చాచుకు కూర్చున్న దానిని నేను వంట చేయటం, రయంటి మనిషి తను హాయిగా కూర్చుని నవలలు చదవటం చాల బాగుంది.

రామం—అలా అయినట్లయితే యిది చాల తప్పయిన పనే. నీవు వంట చేయటం, అది నవలలు చదువుతూ వుండటం, ' అవి చిలకమర్తి లక్ష్మీనరసింహంగారు వ్రాసినటువంటి వయితే మాటు లేమి, నాకు యే మాత్రం యిష్టం వుండదు. కాని అది అసలు వంట అంటూ ఎప్పుడైనా వాళ్ళయింటి కాడనైనా చేసిందా లేదా అని కొంచెం మనం ఆలోచించవలసి వుంటుంది. అక్కడ వాళ్ళకు వంట చేయటానికి వంటవాడున్నాడు. అటువంటప్పుడు దానికి పొయ్యి దగ్గరకు వెడితేనే తలనొప్పి వచ్చేటప్పుడు దాన్ని పట్టి దాని చేతనే వంట చేయించటం మనం దానికి అనవసరముగా కష్టమిచ్చినట్లవుతుంది. మన యింటి పరిస్థితులు అది గమనిస్తూ వుంటూందంటే కొంతకాలానికి దానంతట దాని వ్యవహారములలో మార్పు కల్గుతుందని ఆశిస్తాను. యే భాగ్యవంతుల పిల్లవాడికో యిచ్చి పెళ్లి చేయకుండా నాబోటి సామాన్యునితో దాని పెళ్లి చేయుట దాని పుట్టింటి వారిది తప్పు. మనం కూడ మన నిజ పరిస్థితి కప్పిపుచ్చి పెద్ద గొప్ప, మర్యాదలు కల కుటుంబీకులమని వారితో చెప్పి పొరపాటు చేసితిమి. మనం యిప్పుడు యే ముఖం పెట్టుకుని దానితో యిల్లు వూడ్వు అంట్లు తోము, వంటచేయి అని చెప్తాం? మనం వాళ్లని మోసం చేసినందుకు దాని ఫలితం అనుభవించవలసిందే. ఇక మన క్షేమం దేనిలో వుందంటే దానితో మంచిగా, మర్యాదగా, అనుకూలంగా ప్రవర్తించటంలోనే ఇటువంటి మన ప్రవర్తన మూలమున అది తన దౌర్భాగ్య వశమువే యైశ్వర్య కుటుంబ సంబంధము దొరకక పోయినప్పటికి, యింటిలో మంచి ప్రవర్తన కల్గిన మనుష్యులైనా లభించారని మనస్సుకి ఒక విధమైన సంతృప్తి చేకూర్చుకోవడానికి అవకాశం లభిస్తుంది. అట్లా అనుకునే అవసరం కూడ మనం దానికి యివ్వలేకపోతే అది పాపం యెంత నిరాశ్రయురాలవుతుందో నీవే కొంచెం ఆలోచించు! అటువంటి పరిస్థితులలో దానికి మన మొఖాలు చూడటం అంటేనే అయిష్టం కలుగవచ్చు.

తల్లి—దాని పుట్టింటి వారికి మన సంబంధంతో అవసరముండబట్టే మన యింటి చుట్టూ తొంబయిసారులు తిరిగారు. మనమేం వాళ్ళింటికిబిక్షపెట్టమనిఅడగటానికి వెళ్ళామా?

రామం—వాళ్ళకు పిల్లవాడి అవసరమున్నట్లయితే, మనకి కట్నం మరి కన్యా అవసరమయ్యాయి.

తల్లి—ఇక్కడ పెద్ద పెద్ద భాగ్యవంతుల కుటుంబాల వాళ్ళు తమ పిల్లల్ని మన కివ్వటానికి తయారయ్యారు.

రామం—యెందువల్లనంటే మనమూ ఒక పెద్ద భాగ్యవంతులమని డాంబికములు కొట్టడం చేత. మన అసలుపరిస్థితి వాళ్ళకు తెలిసి వుంటే యెవడూ మనలను అడిగే వుండక పోవచ్చు.

తల్లి—అయితే నీ మామగారు యే మంత భాగ్యవంతులేమిటి? ఆఫీసరు పని కొంచెం బాగా సాగుతూ వుండబట్టి కంటికి నాలుగు డబ్బులు కనబడుతున్నాయి. లేకపోతే నీ మామ గారి తండ్రి నాకంటే ఎందరి బంట్రోతు పని చేశాడు. ఇంత పెద్ద కుటుంబీకుల అల్లారు ముద్దు బిడ్డకు వంట చేయటం అంటే తలనొప్పి. భాగ్యవంతులపిల్లలు పేదవాళ్ల యింటికి కోడలుగా వచ్చినప్పుడు వారు పరిస్థితులను గమనించి తదనుకూలంగా తమ ప్రవర్తనలో మార్పు తెచ్చుకొని మర్యాదగా ప్రవర్తిస్తూ వుంటారు. అంతేగానివాళ్ళుతాముదౌర్భాగ్యులమని యేడుస్తూ ఒక మూలకూచోరు. నా కోడలు అసలు యీ యిల్లు తనదిగా యింత వరకూ భావించనే లేదు.

రామం—నీవుఅట్లా భావించుకునే అవసరం దానికిస్తేగదా. యే యింట్లో వయితే తిట్లు, చీవాట్లు, సాధింపులు తప్ప మరేమీ లేదు ఆ యింటిని యెవరు మాటుకు తమదిగా భావించగలరు. యెక్కడయితే ప్రేమ, స్నేహం, వాత్సల్యం లభ్యమౌనో అది యిల్లు అని చెప్పబడుతుంది. నా పిల్ల కూడా పెళ్లికాగానే అత్తగారిని తన తల్లిగా భావింపలేదు. తల్లిగా యెప్పుడు భావించగలదంటే, మొట్ట మొదట అత్తగారు స్వయంగా కోడలిని తన కన్న కూతురిని చూసినట్లు చూచినప్పుడు. అంతే కాదు తనుకన్న కూతురి కన్న తన కోడలిని యెక్కువ వాత్సల్యముతో చూచినప్పుడు.

తల్లి—చాలు, యిక వూరుకో, నన్ను వూరికే రెచ్చగొట్టబోక. ఈ కాలం యెట్లా మారిపోయిందంటే కుర్రాళ్ళు తమ భార్యను చూసి చూడ్డంతోనే దాసోహం అని చెప్పే లాగు మారిపోయింది. ఈ కన్యలంతా యే వశీకరణమంత్రం నేర్చుకొని వస్తారో భగవంతుడికే ఎరుక. జాము ప్రొద్దెక్కిన తరువాత నిద్రలేవటం యీ కాలపు పిల్లల గొప్ప లక్షణం. అటువంటి నిర్భాగ్యుల మొఖం చూడ్డం కూడ పాపం.

రామం—నేనూ ప్రొద్దెక్కే లేస్తాను గదా, అమ్మా. నీవు నన్నెప్పుడూ అట్లా నిందించ లేదే.

తల్లి—ప్రతి విషయంలోనూ దానితో నీవు సమానంగా పోల్చుకుంటావా?

రామం — అలా అయినట్లయితే దానికి మనం మహాఅన్యాయం చేసినట్లవుతుంది. యెందుకంటే యెంతకాలందాక అది యీ యింటిని తన యిల్లుగా భావించదో, అంత వరకూ దాని సంబంధం యీ యింట్లో ఒక అతిథి సంబంధమన్నమాట. మనంమరి చుట్టా-



తుంగభద్ర దృశ్యం—హంపి — కృష్ణారావు

ఆను ఆదరంగా చూస్తాంగాని వారి యొక్క తుఝ్జాలని వెతుక్కుంటూ కూర్చోంగదా.

తల్లి: మన కోడలువంటి కోడల్ని యింకెవ్వ రికి యివ్వబోకని భగవంతునికి వేయి నమస్కార ములు పెడుతూ వుంటాను.

రామం: అయితే అది యింకా నీయింట్లో వున్నట్లే.

తల్లి: యేం, ప్రపంచంలో యింకా స్త్రీలు కొదవా?

రామం: స్త్రీల కేమీ కొదవలేదుగాని సదాచార ధర్మాలకు తప్పకుండా కొదవయున్నది.

తల్లి: ఈలాటిదాన్ని యింకా భగవంతుడు సృ ష్టించకుండావుంచేచాలు. పడుకొని కన్నుమూసిం దంటేచాలు, పిల్లవాడు యేడ్చియేడ్చి సొమ్మసిల్లి పోయినా దాని శరీరంలో చేతనం అంటూ అగుప డదు. దుండుముక్కలాగావున్న కుర్రాడిని తీసికొని పుట్టింటికివెళ్ళి మూడునెలల తరువాత తిరిగివచ్చి నది, ఫండువంటి పిల్లవాడు యెండిపోయినసగం అయిపోయాడు.

రామం: అయితే దానిపిల్లవాడిమీద నీ కున్నంత మమకారం దానికి వాడిమీద లేదని నే ననుకోవా ల్సినమాట. ఇది ప్రకృతియొక్క నియమానికే విరుద్ధమయినటువంటిది. సరే, దానికి వాడిమీద ప్రేమ అనేదే లేదనుకుందాం, అట్లయితే ఆ దో షం దానిది. దాని దోషంయొక్క జవాబుదారీ నీ నెత్తిన యెందుకు తెచ్చిపెట్టుకుంటావు? దాని పిల్లవాడిని అది తనయిష్టంవచ్చినట్లు పోషించుకో వానికి దానికి సర్వస్వతంత్రం వుంది. అదేమన్నా శిశుపోషణలోనిస్నులహా అడిగినట్లయితే ప్రసన్న పూర్వకంగా సలహానివ్వు, అట్లా అడుగకపోయిన ట్లయితే నీయొక్క సహాయం దానికి అవసరంము లేదనిభావించు. అందరు తల్లులు తమపిల్లలను ప్రేమిస్తారన్న లోకోక్తి అసత్యం కాజాలదు.

తల్లి: అంటే అంతా కళ్ళారాచూస్తూ నోటికి మాత్రం తాళం వేసుకోమంటావన్నమాట? ఇంట్లో నిప్పంటుకోవటంచూచికూడా నోరు మూసుకొని చూస్తూ నుంచోవాలన్నమాట?

రామం: త్వరలోనే ఈ యింటిని, సంసారా న్ని విడిచిపెట్టి వెళ్ళిపోయేదానివినువ్వు,చాలకాలం దాక వుండబోయేది అది. మరి యింటియొక్క మంచిచెడును గురించి దానికుండేటంతబెంగ నీ కుండటానికి అవకాశంలేదు. అట్లాంటప్పుడు యింక నేను చేయగలిగేదిమాత్ర మేమున్నది? మహాచేయగలిగితే నాలుగుకేకలు వేయగలను, కానీ అది నా కేకలు లెఖ్ఖచెయ్యకుండా అడ్డదిడ్డంగా మాట్లాడటం మొదలుపెడితే నాదగ్గిర యేసాధ నంవుందని దాంతో దాన్ని దండించటానికి?

తల్లి: రెండురోజులు నీవు దాంతో మాట్లా డకపోయినట్లయితే, అమ్మగారు చేతులు నలుపు కుంటూ దోవకు వస్తుంది.

రామం: అట్లా దోవకు రాగలదని నాకు నమ్మ కం లేదు. నేను దాంతో మాట్లాడకపోతే అదీ నాతో మాట్లాడదు. మరీ సతాయించానంటేతన పుట్టింటికి వెళ్ళిపోతుంది.

తల్లి: అటువంటిరోజుకోసం భగవంతుడికి మొక్కులు మొక్కుతున్నాను. అప్పుడింకొకవంచి కోడలిని తెప్పుకోవను.

రామం. అదికూడా దీనికి అప్పగారు కావచ్చు.

(ఇంతలోనె కోడలు కమల అక్కడికివచ్చి నుం చుంటుంది హఠాత్తుగాప్రత్యక్షమయిన కమలను గాంచి యిద్దరూ స్థంభితులవుతారు పైనుంచి నెత్తిమీద బాంబు పడినట్టుగా కమల రూపవతి. నాజూకైన రమణి. అభిమానంతో పుట్టినదేటట్టు వంటి ఆవిడ యితరులమీద అధికారం నలుపు టకోసమే బ్రహ్మ అవిడను సృష్టించినట్టుగా కనపడుతుంది, నవ్వులు వెదజల్లే చెక్కిళ్ళు, కాని పెదవులమీద విషమిశ్రితమైన చిరునవ్వు నాట్యం మాడుతోంది. కళ్ళు వ్యంగభావంతోకూడిన పరి హాసాన్ని కన్నరుస్తున్నాయి.)


తల్లి: (తనేమీ గాబరాపడనట్లునటిస్తూ) నిన్ను యెవరు పిలుచుకొచ్చారు?

కమల: యెవరు పిలవాలి? ఇక్కడ జరిగే తమాషాయొక్క ఆనందం నేనుమాత్ర మెందు కనుభవించకూడదు?

రామం: తల్లి కొడుకులమాటల మధ్య పానకం లో పుడకలాగా నీవు అడ్డురావటానికి నీ కేవిధమైన హక్కూ లేదు.

(కమలయొక్క ముఖం రోషంతో యెర్ర బారుతుంది.)

కమల: అట్లాగా, కొంచెం తమాయించండి. యేపతి అయితే తనభార్య యితరులచే నిందించ బడటం వింటూ సహిస్తాడో, వాడు భర్త కావటా నికి యోగ్యుడు కాజాలడు. వాడికి భర్తయొక్క ధర్మపదంలోని 'క', 'ఖ', లు కూడా తెలియవన్న మ్మాట. నాతో యెవరైనా మిమ్మలిని నిందిస్తే, నా తల్లిఅయినాసరే, నేను వారినాలుక పట్టుకొని కోసి అవతల పారేస్తాను. మీరు మాయింటికెళ్ళి నప్పుడుఅక్కడ ప్రతివాళ్ళూ నాతో మిమ్మల్ని గురించి పొగుడుతారు. ఇంట్లో చిన్నవాళ్ళనుంచి పెద్దవాళ్ళదాకా మీ దాసులుమాదిరిగా పురుకు లూ ఎరుగులూ యెత్తుతూ వుంటారు. వాళ్ళ సాధ్యమయితే ఆకాశాన్నుంచి నక్షత్రాలనుకూడా తుంచి మీచేతిలో పెట్టగలరు. అక్కడ మీకు జరిగే అంత సన్మానగౌరవాలకు బదులుగా మీరు నా కిచ్చేది తిరస్కారమున్నా' మాటమాటకీ పట్టింపూ, సాధింపూ, యెత్తిపొడుపులూ కదూ మాయింట్లో మిమ్మలిని యెవరైనా యెందుకు ప్రొద్దెక్కిలేచావనీ, ఫలానా మహాశయునికిసలాం యెందుకుపెట్టలేదని, ఫలానా పంతులుగారువచ్చి నప్పుడు వారి పాదాల కెందుకు మొక్కలేదనీ అ డుగుతున్నారా? మా నాన్నగారు యెప్పుడూకూడా మూర్ఖులుగా మీతో తనవాళ్ళు వర్తమనీ, తన బట్టలు వుతికిపెట్టమని మరి తనకు వంటచేసి పెట్టమని అడగరు. అటువంటప్పుడు యిక్కడి నాతో యీ విధమయిన ప్రవర్తన మెందుకు? నేను యీ యింటికి ఒక దాసి మాదిరిగా రాలేదు. మీజీవితసహచరిణిగావచ్చానుకానిసహచరిణియొక్క అర్థం మీరు నామీద అధికారం చెలాయించటం కాదు. మీపట్ల నావిధి నా యిష్టమొచ్చినరీతిగా నిర్వహించటం నాది. ఈ కర్తవ్యప్రేరణ స్వత హా నా హృదయంనుంచి మొలకెత్తాలిగాని నయాన భయాన నాచేతనున్నూ, తిరస్కారం చేతనూ కాదు. యెవరైనా యేదైనా నాకు నేర్ప దలుచుకుంటే తల్లి మాదిరిగా వాత్సల్యంతో నేర్పండి, నేను నేర్చుకుంటాను. అంతేగాని జబర



పరిగముల దేవాలయం — హంపి

దస్తీగా నా మీద యెక్కికూర్చొని గొంతుకలో అమృతంపోయదలచుకున్నాసరే నేనుమాత్రం పెదవులుకూడా విప్పేదిలేదు. నేను యేనాడో ఈ యింటిని నాయింటిగా భావించివుండే దాన్ని, నే చేయవలసినసేవ మరి నాయొక్క కర్తవ్యమును గురించి ఒక నిశ్చయానికి వచ్చియుండే దాన్ని. కాని యిచ్చట నిముషనిముషానికి నా వంటిని సూదితోగుచ్చి, నేను యీ యింట్లో కేవలం దాసీనని జ్ఞప్తికితెప్పిస్తూ వుంటారు. ఈ యింటితో మరేవిధమయిన సంబంధబాంధవ్యము లేదని, కేవలం దాస్యంచేయుటానికి తీసుకురాబడితినని తలుస్తూవుంటేవళ్ళుమండి చల్లబడుతూ వుంటుంది. ఈవిధంగానే కొంతకాలం గడిచే పక్షంలో నా ప్రాణం తీసినతరువాతనే మీ రిద్దరూ శాంతించేలాగు కన్పడుతున్నది.

తల్లి: వింటున్నావట్రా, నీభార్యాయేమంటోందో? అది దాస్యం చేయుటానికి రాలేదుట, రాణిగా రాజ్యం ఏలడానికి వచ్చిందట, మనమిద్దరం దానికి దాస్యం చేయడానికున్నామన్నమాట. దాని పని మనమీద అధికారం సలుపుట, దానికి యెవరూ యేపనీ చెప్పకూడదట. నేనొక్కదానినే చస్తూ వుండాలి. ఇవన్నీ నీవు సరిగ్గా వింటున్నావా? చెవుల్లో చెట్లేమీ మొలవలేదుగదా? దాన్నికాస్త గదమాయించటానికిగాని, తెలియచెప్పటానికిగాని నీ నోరే యెప్పుడూ విడిపడదూ. యెప్పుడూ అదంటే వణికిపోతూవుంటావు.

రామం: చూడు అమ్మా, కొంచెం శాంతంగా విచారించు. దానిమాటలు నేను వినకపోతే మరెవ్వరు వింటారు? దానిమాటలు నేను వినేటంత కృపకూడ దానియందు నీకు చూపటం యిష్టం లేదా? నాన్నగారు బతికివున్నప్పుడు నీ మాటలు వినేవారా కాదా? నీయందు ప్రేమ చూపేవారా కాదా? అటువంటప్పుడు నా భార్యమాటలు నేను వినడంలో నేనుచేసే కొత్తేమున్నది? మరి నీవు దీనిని తప్పుగా భావించవలసిన అవుసర మేమున్నది?

తల్లి: యెంత చక్కగా సమర్థించావురా నాయనా. నీ భార్యముందరే నన్ను అవమానం చేస్తున్నావా? ఇటువంటి దుర్దినం చూడటానికోసమేనా నిన్ను యింత కష్టపడి పెంచి పెద్దవాడిని చేసింది? నా తల యెందుకు పగిలి ముక్కలు ముక్కలుకావటం లేదు?

(తల్లి కంటితడి తుడుచుకుంటూ, యేడుస్తూ గదినుంచి బయటకు వెళ్ళిపోతుంది. భార్యాభర్తలిద్దరూ కుతూహలంతో ఆవిడనుచూస్తూ నిలబడిపోతారు. ఆ కుతూహలదృష్టి కొంతసేపటిలోనే సానుభూతిగా మారిపోతుంది.)

రామం: మాతృహృదయం.....

కమల: మాతృహృదయం కాదు, స్త్రీ హృదయం.......

రామం: అంటే?

కమల: ప్రాణం పోయేటంతవరకు స్త్రీహృదయం పురుషునియొక్క ఆశ్రయం కోరుతుంది, స్నేహం కోరుతుంది మరి ఆ పురుషునిమీద యితర స్త్రీయొక్క ప్రభావం పడటం చూచి యీర్ష్యచే దహించుకు పోతుంది.

రామం: యేమి టట్లా పిచ్చిగా మాట్లాడుతావు?

కమల: నిజం చెపుతున్నాను.

రామం: నీయొక్క ఆలోచనావిధానం బొత్తిగా తప్పయినది. మరి దీనియొక్క అనుభవం నీ కెప్పుడు కల్గుతుందంటే, నీవుకూడ ఒక అత్తగారయినప్పుడు.

కమల: నా కేమీ అత్తగారు అయి కూర్చోవాలని లేదు. పిల్లవాడు పెరిగి పెద్దవాడయి పెళ్ళి అయినతరువాత వాడింటిభారం వాడే చూసుకుంటాడు. నాకు కోడలితో యేం సంబంధం?

రామం: నీ కొడుకు యోగ్యుడు కావాలనీ, లక్ష్మివంటి కోడలు రావాలని, వారిద్దరి జీవనం సుఖప్రదంగా గడవాలనీ, యీలాటి కోరికలు నీకు బొత్తిగా లేవా?

కమల: యెందు కుండవు, నేనుమాత్రం తల్లిని కానా?

రామం: తల్లి అత్తల మధ్య యేమన్నా అంతర ముందా?

కమల: భూమికి ఆకాశానికి యెంత అంతర ముందో అంతే అంతరం తల్లి, అత్తలమధ్యనా వుంది. తల్లి ప్రేమ వెదజల్లుతుంది, అత్త అధికారం చలాయిస్తుంది. యెంత దయాహృదయురాలు, సహనశీల, సుగుణవతి అయినప్పటికీ, స్త్రీ అత్తగారిపదవి పొందీ పొందటంతోనే కళ్ళు మీదకు వచ్చేస్తాయి. కొడుకును యెంత ప్రేమతో చూస్తుందో అంతే నిర్దయగా కోడలిమీద అధికారం చెలాయిస్తుంది. నాకుకూడ నామీద విశ్వాసం లేదు. అధికారబలం చిక్కగానే యెవరి కళ్ళు పైకి పోవు? నేను మాత్రం అత్తగారు కాకూడదని నిశ్చయం చేసుకున్నాను. స్త్రీల యొక్క దాసత్వమునకు అత్తలు కారకులయి యున్నారు. ఏ రోజైతే అత్తలంటూ వుండరో ఆ రోజుతో స్త్రీలయొక్క దాసీతనం అంతరిస్తుంది.

రాము: నా వుద్దేశ్యములో నీవు కొంచెం నిదానంగా చాకచక్యంగా నడుచుకుంటే, నీవు నీ యొక్క అత్తగారిమీదకూడ అధికారం చెలాయించ గలుగుతావు. నీవు యింత గొడవయితే చేశావుకాని, అసలు మా అమ్మ, నేను యేమి మాట్లాడుకుంటున్నది నీవు విన్నావా?

కమల: వినకుండానే, తల్లి కొడుకు లిద్దరూ యేం మాట్లాడుకుంటున్నారో గ్రహించేశాను. మాట్లాడుకోటానికి యింకోవిషయ మేమున్నది, కోడలు అల్లాంటిది, యిల్లాంటిది అన్న యేడుపేగా.....

రామం: అబ్బే, అటువంటి దేమీ కాదు. నీవు చాల తప్పుగా భావించావు. మా అమ్మ యొక్క స్వభావంలో యివ్వాళ నేను విస్మయం కలిగించే విశేషపరివర్తన గమనించాను. నమ్మితే నంత. తన పూర్వపు కఠినప్రవర్తనకు చాలా సిగ్గుపడుతున్నట్లుగా అగుపించింది. నాతో తను చాలా పశ్చాత్తాపపడుతున్నట్లుగా స్వయంగాచెప్పలేదనుకో, కాని ఆమె మాటల ధోరణిద్వారా నాకట్లా కనిపించింది. ఇన్నాళ్ళ నీమీద కోపంతో వుంటానికి కారణం నీవు రోజూ ప్రొద్దెక్కి లేస్తూవుంటంచేతట. కాని యిప్పుడు నీవు ప్రొద్దున్నే ఒకవేళలేస్తే జలుబు చేసికొనివస్తుందేమోనని బెంగపడుతోంది. నీకోసం తను వేడినీళ్ళయినా పెట్టి వుంచాలంటోంది.

కమల: (పట్టరాని సంతోషంతో) నిజంగానా!

రామం: నిజంగానే, అట్లా అవిడ అంటుంటే నాకే ఆశ్చర్యం వేసింది.

కమల: అట్లా అయినట్లయితే కను చీకటి వుండగానే లేచేస్తాను. యేమంత పెద్ద ... లేస్తుంది, కాని మీరు నన్ను మాటలతో ... చెయ్యటం లేదుగదా?

రామం: ఇక నీ సందేహనివారణకు మందేక్కడినుంచి తీసుకురానూ? మానవుడికి ఒకానొకప్పుడు తను చేసేటువంటి అన్యాయంమీద అసహ్యము, పశ్చాత్తాపము కలుగుట సహజమేగదా!

కమల: మీకు నూరేళ్ళ ఆయువు! ఇక నేను రేపటినుంచి ప్రొద్దున్నే లేస్తాను. పాపం, ముసలిది ఆవిడ నాకోసం నీళ్ళు కాచిపెట్టివుంచటమేమిటి? నాఅంతట నేనే కాస్తాను. చేయదలుచుకుంటే మనం యేపని చేయలేం?

రామం: ఆవిడమాటలు వింటూంటే నాకు యే దేవతో ఆవిడకు ఉపదేశంచేసి, ఆవిడలోని సాత్వికాన్ని మేలుకొల్పినట్లుగా తోచింది. నీ యొక్క చపలత్వాన్ని, కొంటెతనాన్ని గురించి ఎంత మెచ్చుటగా చెప్పిందనుకున్నావు. పూర్వం యింటి కెవరైనా ముసలివాళ్ళువస్తే నీవు వాళ్ళకు నమస్కారంచేసి, ఉపచారాలు అవీ చేయాలని అంటూ వుండేది. కాని యిప్పుడు దాని అర్థమవుతోంది, చిన్నవయస్సువాళ్లంతా కొంచెం చెప్పినమాట వినకుండా ఒళాయిస్తూ వుండటం స్వాభావిక మని. బహుశా తన చిన్నతనం తనకు జ్ఞాపకమొస్తోంది కాబోలు. రంగవేళ్ళజాలు గదా యేమన్నా శృంగారం చేసుకోటానికి, తింటానికి, ఆడటానికి పాడటానికి అని అన్నది. కాటికి కాళ్ళు చాచుకున్న ముసలమ్మలకు ఎవళ్ళు యెంతమట్టుకు ఉపచారాలుచేస్తూ, కూర్చుంటారు? అట్లా చేసే మహాయిల్లాళ్ళుమాత్రం యెక్కడున్నారు?

కమల: నాకు నిజంగా పట్టరాని ఆనందం కల్గుతోంది, ఆవిడలోని పరివర్తనకు.

రామం: ఆవిడ మాటలమీద నాకే విశ్వాసం కలుగలేదు. నే నేమన్నా స్వప్నం చూస్తున్నానా అనే సందేహం కల్గింది.

కమల: ఊ, అమ్మగారిప్పుడు దోవకొచ్చింది

రామం: యేదో దైవప్రేరణచేతననుకో.

కమల: నేను రేపటినుంచే ఆవిడ నోటినుంచే "అంత మంచికోడలు లే దనిపిస్తాను చూడండి. నెప్పుడు సింగారం చేసుకుంటూ నో కూడ యెవరికి తెలియదు. సినిమాకు పదిహేనురోజుల కొకపర్యాయం వెళ్ళితే చాలు. ముసలమ్మల పాదాలకు ప్రమొక్కినంతమాత్రమున నాకు పోయే దేముంది? వాళ్ళు మంచివాళ్ళు కాకపోతే కాని య్యండి, నాకుమాత్రం ఆశీర్వాదంయిచ్చి, నా గుణగానం చేస్తారు కదా!

రామం: అసలు ఆవిడ సినిమా పేరే యెత్తలేదు.

కమల: మీకు సినిమా అంటే మహాపిచ్చిగా. ఈరోజునుంచి మిమ్మల్నికూడ వెళ్ళనియ్యను.

రామం: కొంచెం ఆలోచించి చూడు, నీవు యెంత పెద్ద చదువు చదువుకొన్నదానివి, ఎటువంటి గొప్ప సాంప్రదాయంగల కుటుంబానికి చెందినదానివి. ఇరుగు పొరుగు ముసలమ్మలతో కుర్చోటం చేయటం అంతఅందంగా కన్పడదు.

కమల: పెద్దచదువు చదువుకుంటే దాని అర్థం మనం యితరులను నీచంగా చూడాలనా? ముసలమ్మలు యెంత మూర్ఖులయినప్పటికీ, ప్రపంచానుభవం అంటూ వుంటుందిగదా. కులం యొక్క పేరు ప్రతిష్ఠలు మన వినయవిధేయతల వల్లా, సత్ప్రవర్తనవల్లా పైకి వస్తాయిగాని, యితరులతో అమర్యాదగానూ, అహంకారంతోనూ ప్రవర్తించడంవల్ల కాదు.

రామం: ఇంత త్వరలో మా అమ్మ అంత పూర్తిగా యెలా మారిపోయిందో నా కాశ్చర్యం వేస్తోంది. ఇప్పుడు ఆవిడకు కోడళ్ళు తమ అత్తల పాదాలు వత్తి సేవచేయటం, వాళ్ళ బట్టలు పుతకటం అంటే చాలా అయిష్టం. "ఏం కోడలు యింటికి దాసీదా కూర్చుని అత్తపాదాలు వత్తటానికి" అన్న దావిడ.

కమల : నామీద వట్టా?

రామం: అవునే, నిజం చెపుతున్నాను. సరే అవన్ని అట్లావుంచు. రేపటినుంచి నీచేత వంట కూడ చేయించదుట. "దానికి తల నొప్పిగావుంటూంటే అనవసరముగా వంటచేయమని దాన్ని సతాయించటం యెందుకూ?" అన్నది. ఏ వంట వాడినన్నా పెట్టుకో మన్నది.

కమల: (సంతోషంతో) నాసంతోషానికి పట్టపగ్గాలు లేకుండా వున్నాయి. అటువంటి అత్తగారి పాదాలు కడిగి ఆ జలాన్ని శిరస్సున చల్లుకోవాలి. కాని ఆవిడను మీరు అడుగలేదూ, యింతకాలంనుంచి యెందుకు అట్లా నన్ను వేధించి చంపేసిందో?

రామం: ఎందుకు అడగలేదూ, నేనేనా వదిలిపెట్టేది. తనయొక్క ఆచరణలో యిప్పుడు చాలా పరివర్తన వచ్చిందని చెప్పింది. తను యింత కాలంనుంచి వంటా ఆదీచేస్తుంటే నున్వెందుకు యీ పనులన్నీ చేయకూడదూ అనే ఒక పట్టుదల వుంటుండేదిట. కాని యిప్పుడు ఆవిడకు అర్థమయిందట, తను ఒక పేదయింటి పిల్లనని మరి నీవు ఒక సంపన్నురాలి సుపుత్రివని.

కమల: మీ అమ్మ వట్టి భోళామనిషి. ఆవిడ క్షమింప దగినటువంటి మనిషి అని తలుస్తాను. యెటువంటి వాతావరణంలో పుట్టి పెరుగుతామో దానియొక్క ప్రభావాన్ని వెంటనే తొలగించుకోటం సాధ్యం కాదు. ఆ జీవితం పూర్వపు నమ్మకాలతోనూ,ఆచారాలతోనూ గడిచింది. యిప్పు డవన్నీ వదిలిపెట్టటం అంటే అంత తేలికైనపని కాదు. ఆవిడన్న మాటేమిటి? యెవరూ వదిలిపెట్ట లేరు. యెంత ఇదైనప్పటికీ ఆవిడచాల వుదారస్వభావం కలది. మీ రిప్పుడుమాత్రం వంట మనిషిని పెట్టకండి. అనవసరంగా మీరు అవస్త పడట మెందుకు? మీ జీతం యింకా హెచ్చినతరువాత అప్పుడు వంటమనిషిని పెట్టుకోవచ్చు. ప్రస్తుతం నేనే వంట చేస్తుంటాను. ముగ్గురు నలుగురికి చేయవలసినవంట యేమంత మహా వంటని. కోడలి మూలాన కొంత విశ్రాంతి అంటూనన్నా వుంటుంది అత్తగార్కి. ఇవన్నీ నాకు బాగా తెలుసు. కాని యెవరయినా నా మీద అధికారం చెలాయించాలని చూస్తేమాత్రం నా కంటే యింక చెడ్డవారెవ్వరూ వుండరు. సుమండీ.

రామం: ఇదంతా సరేకాని రాత్రిళ్ళు నీవు మా అమ్మ కాళ్ళదగ్గర కూర్చుని ఆవిడ పాదాలు వత్తటం నాకు బాగుండదు.

కమల: బాగుండటానికీ బాగుండకపోవటానికీ దీనిలో పెద్ద యేమున్నది. ఆవిడ నేనంటే అంత ప్రాణంగా వుంటూన్నప్పుడు దానికి బదులుగా ఆవిడకు వుపచారంచేయటంకూడా నావిధి కదూ. యే రోజయితే నేను ఆవిడ కాళ్ళు వత్తటానికి కూర్చుంటానో ఆ రోజునుంచి ఆవిడ తన ప్రాణాలు సహితం యివ్వటానికి వెనకా ముందూ చూడదు. ఆఖరికి కొడుకూ, కోడలువల్లకూడ కొంచెంసుఖంకల్గాలికదా. పెద్దలకు సేవచేయటం కన్నా మనకొచ్చేలోటేముంది. నాకు అసహ్యం యెప్పుడు వేస్తుందంటె ఆవిడ నామీద అధికారం చెలాయించాలని చూసినప్పుడు. కాని యిప్పుడింకా ఆవిడ నన్ను తనకాళ్ళను వత్తనిస్తుందాయేమిటి? ఇట్టే వూరికేనే నేను చాలా మంచి దాననని కీర్తి రాబోతున్నది.

రామం: యిప్పు డావిడకు నీవు చీటికీ మాటికీ చేసే అనవసరపు చిల్లరఖర్చులంటే కోపంలేదు. పైగా జీతం తీసికొచ్చి అంతా నీచేతికే యివ్వమన్నది.

కమల: ఆవిడకు ఉక్కురోషంవచ్చి యేమీ అట్లా అనలేదుగదా?

రామం: అబ్బే అదేమీ లేదు, సాత్వికభావంతోనే అన్నది. తన చేతులోనే డబ్బులుంచుకుంటే నీ కిబ్బంది కలుగుతూ వుంటుందన్నది. నీకు ఆవిడను మాటిమాటికీ డబ్బు అడగటానికి కొంచెం భయమూ కలుగవచ్చు, సిగ్గూ వేయవచ్చు. అదికాకుండా నీ అవసరాలకు అడ్డుపెట్టుకుంటూ వుండవలసి వస్తూండవచ్చు.

కమల: వద్దుబాబు, యీ డబ్బుగొడవంతా యిప్పుడు నా నెత్తిమీద వేసుకోవటం నాకు యిష్టంలేదు. మీ జీతంకూడా తక్కువ. ఇప్పుడదంతా త్వరలో ఖర్చుపెట్టేశానంటే, నెలంతా గడవటం చాల కష్టమయిపోతుంది. తక్కువ సొమ్ముతో పనిగడిపే కళ ఆవిడకే వచ్చు. నాకు కావలసిన ఖర్చులు మటుకు యేమున్నాయి? నేను వూరికే అత్తగారిని వుడికించటానికని మాటిమాటికీ డబ్బు అడుగుతూ వుండేదాన్ని. నా దగ్గిర యెప్పుడూ నూరో, యాభయ్యో రూపాయలు వుంటాయి. మా నాన్నగారిదగ్గిరనుంచి యెప్పుడు వుత్తరం వచ్చినా, ఆ కాగితపు మడతలో పదిగాని, యిరవయిగాని రూపాయి నోట్లు తప్పకుండా వుంటూనే వుంటాయి. కాని యిక యీ రోజునుంచి యేమీదుబారా ఖర్చుచేయకుండా జాగ్రత్తగా వుండాలి. ఆఖరికి యెంత కాలందాకా అట్లా మా నాన్నగారుమాత్రం పంపిస్తూవుండగలరు. మరి నేనుమాత్రం ఆయన మీద యీలా పన్ను విధిస్తూ వుండటం యేం బాగుంటుంది?

రామం: చూస్తూవుండు, యిప్పుడు మా అమ్మ నిన్నెట్లా నెత్తి కెక్కించుకుంటుందో.

కమల: మీరూ చూడండి, నా వుపచారాలతో ఆవిడను యెంత సుఖపెడతానో.

రామం: కాని యీ జీవిత అధ్యాయానికి మొదలు ఆవిడేగదా పెట్టింది?

కమల: మాటల్లో మాత్రమే. క్రియాపూర్వకంగా మొదలుపెట్టేది ముందు నేను. మంచిది వంట వేళయింది, వెడతాను. చెప్పండి, యివ్వాళ మీ కిష్టమొచ్చిన పదార్థాలు వండిపెడతాను, యేం చేయమంటారు?

రామం: అడుగంటిన కూరా, అన్నం, వుప్పులేని పప్పు, నీ చేతి వడ్డన — అమృతంకంటే యెక్కువగా ప్రీతికరమనుకో.

కమల: చాల్లెండి, యెత్తిపొడుపులు, మీకు మాత్రం మహా రుచులు తెలుసు.

**Printed and Published by S. V. Swami, B. A., at the Andhra Prabha Press, Gandhinagar, VIJAYAWADA-2.**
**Acting Editor, V. D. Prasada Rao, B. A., M. Sc.**